

రాయితీకి సేద్యపు యంత్రాలు

వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రమయ్యేకొద్దీ యాంత్రీకరణ పెరుగుతోంది. రూ.వేలు.. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనలేని రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కూటమి ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను రైతులకు రాయితీపై ఇస్తోంది. జిల్లాలకు వ్యవసాయ యాంత్రీకరణ కోసం సబ్సిడీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది. వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకుంది. రైతుల నుంచి 611 దరఖాస్తులు వచ్చాయి. అయితే.. వీటి ధరలు నిర్ణయించడంలో అధికారులు చేతివాటం కారణంగా సబ్సిడీ నిధులు దారి మళ్లుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.



ట్రాక్టర్ల ద్వారా పురుగు మందు పిచికారి చేస్తున్న రైతులు (ఫైల్)

- జిల్లాకు రూ.2.86 కోట్ల సబ్సిడీ నిధులు
- 611 మంది రైతుల నుంచి దరఖాస్తులు
- ధరల్లో భారీగా తేడా.. అధికారుల జేబుల్లోకి రాయితీ నిధులు

కర్నూలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రధాన జీవనాధారం వ్యవసాయం. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 4,19,221 హెక్టార్లు ఉంది. ప్రధానంగా పత్తి, వేరుశనగ, మిరప, కంది.. తదితర పంటలు సాగు చేస్తున్నారు. మరో 55 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు పండిస్తున్నారు. అనధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 4,500 ట్రాక్టర్లు, 2,500 వరకు రోటోవేటర్లు, 25 వరకు వరి కోత మిషన్లు (ప్యాడీ త్రెషర్స్), 375 హార్వెస్టర్లు, 750కి పైగా మినీ ట్రాక్టర్లు, వందకు పైగా వపర్ టిల్లర్లు వినియోగిస్తున్నట్లు అంచనా. వ్యవసాయంలో కూలీల కొరత కారణంగా ఏటేటా సీజన్‌లో వందల ట్రాక్టర్లు రైతులు కొనుగోలు చేస్తున్నారు. అదే క్రమంలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు సులువుగా రుణాలు ఇస్తుడడంతో రైతులు డౌన్ పేమెంట్ చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అయితే.. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల వ్యవసాయ యాంత్రాలకు రాయితీ ఇవ్వకపోవడంతో యంత్రాలు, సేద్యపు పనిముట్లు, ట్రాక్టర్లు రైతులే పూర్తి ధర చెల్లించి బయట మార్కెట్లో కొనుక్కోవలసి వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తా అనడంతో అన్నదాతలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు.

రోటవేటర్లు





మండలాల వారిగా కేటాయించిన యంత్రాలు, పనిముట్లు, వచ్చిన దరఖాస్తులు, రాయితీ నిధులు రూ.లక్షల్లో

మండలం	యంత్రాలు/ పనిముట్లు	రాయితీ నిధులు	దర ఖాస్తులు
ఆదోని	122	21.90	50
కోసిగి	71	11.87	28
కౌతాళం	78	12.29	34
పెద్దకడబూరు	57	9.3135	
ఆలూరు	60	10.22	33
ఆస్పరి	61	10.50	21
చిప్పగిరి	32	6.01	23
హాలహర్వి	60	10.14	25
హొళగుంద	61	10.55	36
సి.బెళగల్	72	12.23	37
గూడూరు	32	5.35	9
కల్లూరు	87	15.18	19
కోడుమూరు	73	13.23	15
కర్నూలు	73	12.64	33
ఓర్వకల్లు	63	10.23	27
దేవనకొండ	84	14.16	35
కృష్ణగిరి	50	8.89	8
మద్దికెర	34	5.95	14
పత్తికొండ	73	13.14	14
తుగ్గలి	74	12.70	0
వెల్దుర్తి	67	11.55	2
గోనెగండ్ల	66	11.15	-
మంత్రాలయం	61	10.42	32
నందవరం	61	10.43	–
ఎమ్మిగనూరు	88	16.76	1
మొత్తం	1,660	286.92	611

జిల్లాకు రూ.2.86 కోట్ల రాయితీ

పవర్ స్ప్రేయర్



జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్లకు రూ.52 లక్షలు, 4 ట్రాక్టర్ ద్వారా పురుగు మందులు పిచికారి యంత్రాలకు రూ.1.64 లక్షలు, 23 బ్యాటరీలకు రూ.25 వేలు, 24 రోటోవేటర్లకు రూ.24 లక్షలు, 750 ట్రాక్టర్ దున్నకం చేసే వ్యవసాయ పనిముట్లకు రూ.2.05 కోట్లు, 5 పవర్ టిల్లర్లకు రూ.5 లక్షలు, 17 కలుపు మొక్కలు తొలగించే యంత్రాల (పవర్ వీడర్)కు రూ.5.95 లక్షలు, 13 కలుపు మొక్కలు కత్తిరింపు యంత్రాలు (బ్రష్ కట్టర్స్)కు రూ.5.68 లక్షలు చొప్పున దాదాపు 1,660 వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు రైతులకు రాయితీపై ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో మండలాల వారిగా పని చేసే వీటికి ప్రభుత్వం రాయితీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది.

మిగతా 6వ పేజీలో

జగమంతా రామమయం..!

- నేడు శ్రీరామనవమి
- వైష్ణవ దేవాలయాల్లో సీతారాముల కల్యాణం



కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నామం నేడు అంతటా ప్రతిధ్వనించనుంది. ఆదివారం 'శ్రీరామనవమి' సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో శ్రీ సీతా రాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాలతోపాటు జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీతారాముల కల్యాణ సందడి బాగా కానవస్తోంది. కల్యాణ వేడుకలకు ఆలయాల కమిటీల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు చలువ పందిళ్లు నిర్మించారు. తీర్థ, ప్రసాదాల పంపిణీకి క్యూలైన్లు సిద్ధం చేశారు. వేసవిలో దాహార్తి తీర్చేందుకు మంచినీటి వసతి కల్పించారు. జిల్లాలో ఏటా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తుండగా, ఈ ఏడాది గ్రీష్మతాపం ఎక్కువగా ఉన్నా ఉత్సవాలకు ఎలాంటి లోటు లేకుండా ఘనంగా నిర్వహించనున్నారు.

నగరంలోని ఆలయాల్లో కల్యాణ వేడుకలు

నగరంలోని వైష్ణవ ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా ఆలయాల్లోని ఉత్సవ మూర్తులను కల్యాణానికి సిద్ధం చేశారు. పెద్ద పెద్ద పందిళ్లు వేసి, వాటి కింద కల్యాణ వేదికలు నిర్మించారు. భక్తులు ఈ వేడుకలు వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో సీతారాముల కల్యాణోత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటలకు వరకు సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కె. క్రిష్టన్న, నాగోజీరావు, మహాబలేష్ తెలిపారు. పాత నగరంలో అతి పురాతన దేవాలయం శ్రీరాంభొట్ల దేవాలయంలో, పాతనగరంలోని పేట శ్రీరామాలయం, కొత్తపేటలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో కల్యాణ వేడుకలు నిర్వహించనున్నారు. అలాగే నగరంలోని బళ్లారి చౌరస్తాలోని హనుమాన్ దేవాలయం, వీఆర్ కాలనీలోగల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, బాపూజీ నగర్‌లోని కోదండ రామా లయంలో, మాధవీ నగర్, అశోకనగర్, ధర్మపేటలోని శ్రీ సీతారామ ఆలయాల్లో కల్యాణం జరగనుంది.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, డా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ రంగ లక్ష్మీదేవి అధ్యక్షతన శనివారం స్థానిక ఐదు రోడ్ల కూడలి జంక్షన్‌లో డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్త గిరి, సాంఘిక సంక్షేమ అధికారి రంగలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొని యాడారు. విద్యార్థి దశలోనే ఆయన సమాజంలో ఉన్న అస మానతలను గ్రహించి వాటికి ఎదురొడ్డి పోరాటం చేశారని అన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత, జేసీ బి.నవ్య



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య

వైసీపీ నేతపై హత్యాయత్నం 7

ధర్మసూత్రాలన్నీ లోక కల్యాణార్థమే 6

పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు

కళారత్నం.. పత్తిఓబులయ్య

- కళాకారులకు కేరాఫ్ కర్నూలు
- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ వేధింపులు

- ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం
- సోషల్ మీడియాలో కన్నీటి పర్యంతం
- కొడుకు ఆరోగ్యం బాగోలేదన్నా లెక్కచేయని ఎస్ఐ
- రూ.20 వేల కోసం ముప్పుతిప్పలు
- ఆత్మహత్యకు యత్నించిన డ్రైవర్



చికిత్స పొందుతున్న రవీంద్ర



ఎస్ఐ హరిప్రసాద్

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): 'సార్.. మా కొడుకు పరిస్థితి బాగోలేదు. వాడి ఆరోగ్యం కోసం కష్టపడుతున్నా, కనికరించి వదిలేయండి సార్.. డబ్బులు ఇవ్వలేను సార్..' అన్నా కూడా ఆ ఎస్ఐ కనికరించలేదు. ఎస్ఐ హరిప్రసాద్ వేధింపులు తాళలేక ఓ ట్రాక్టర్ డ్రైవర్ పురుగ మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన శనివారం ఆళ్లగడ్డలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను బాధితుడు ఆత్మహత్యాయత్నానికి ముందు సెల్ఫీవీడియో ద్వారా వెల్లడించాడు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చెన్నంరాజు పల్లెకు చెందిన రవీంద్ర ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం తన ట్రాక్టర్‌లో ఇసుక లోడు తీసుకుని వెళ్తుండగా కందుకూరు వద్ద ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ హరిప్రసాద్ అడ్డుకున్నాడు. ట్రాక్టర్‌కు సంబంధించి ఎలాంటి రికార్డులు లేవని పోలీస్ స్టేషన్ తరలించారు. ట్రాక్టర్‌ను వదిలిపెట్టాలంటే రూ.20 వేలు డిమాండ్ చేశాడు. తనవద్ద అంత డబ్బులు లేవని కనీసం ఓ పూట అన్నం తినడానికి కూడా డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నానని ప్రాధేయపడ్డాడు. తన కొడుకు ఆరోగ్యం బాగోలేదని, దయచేసి వదిలిపెట్టాలని వేడుకున్నా ఆ ఎస్ఐ కనికరించలేదు. దీంతో చేసేదేమీ లేక డ్రైవర్ రవీంద్ర స్నేహితులతో అప్పుతెచ్చి రూ.10వేలను ఎస్ఐ చెప్పిన (ఓ పెట్రోల్ బంకు యజమాని) వ్యక్తి ఫోన్‌పే ద్వారా వేశాడు. మిగిలిన రూ.10వేలు ఇచ్చేదాకా ట్రాక్టర్‌ను వదిలేది లేదని ఎస్ఐ హెచ్చరించాడు. తన కుమారుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నాడని వదిలేయండి సార్ అని ఏడ్చినా వదలని ఎస్ఐ చివరకు కేసు నమోదు చేశాడు. దీంతో మనస్తాపానికి గురైన రవీంద్ర తనకు జరిగిన అన్యాయంపై సోషల్ మీడియాలో వీడియో ద్వారా వైరల్ చేసి పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ హరిప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్ఐ హైడ్రామా

పోలీసులు ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో ఎస్ఐ హరిప్రసాద్ హైడ్రామాకు తెరతీసినట్లు తెలిసింది. ట్రాక్టర్ డ్రైవర్ భార్య వద్దకు వెళ్లి ఎస్ఐ ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదని, డబ్బులు కూడా డిమాండ్ చేయలేదని చెప్పించి వీడియో తీయించినట్లు చర్చసాగుతోంది. ఎస్ఐకు ఎలాంటి సంబంధం లేదని ట్రాక్టర్ డ్రైవర్ భార్యతో చెప్పించడం పలు విమర్శలకు తావిస్తోంది. హుందాగా వ్యవహరించాల్సిన పోలీసులు ఇలాంటి హైడ్రామాకు తెరలేపడం పోలీస్ శాఖలో చర్చకు దారితీసింది.

తుంగభద్ర తీరం సాహిత్యం



యుద్ధమూ, ప్రేమా

యుద్ధం ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ప్రేమ కూడా నిరంతరం జ్వలిస్తూనే ఉంటుంది. సమరమూ ప్రణయమూ మధ్య సమన్వయం సాధిస్తూ కరుణరసార్ద్రంగా 'ప్రణయ హంపి' నవలను ముగిస్తారు రచయిత మారుతి పౌరోహితం. విజయనగర అస్తిత్వాన్ని నిర్ధారించే రాక్షసి తంగడి యుద్ధంలో విజయనగర సేనలు బహమనీ సుల్తానులతో తలపడుతాయి. శ్రీకృష్ణదేవరాయల అల్లుడు, కురువృద్ధుడు, మహావీరుడు ఆళియ రామరాయల నాయకత్వంలో అపార సేనా వాహినితో విజయనగరాధీశులు రణతంత్రాన్ని నడప ఉద్యుక్తులయ్యారు. మరోవైపు విజయనగర పతనానికి అర్రులు చాచే అదిల్షా నిర్దేశకత్వంలో బీజాపూర్, బీదర్, అహ్మద్ నగర్, గోల్కొండ, సుల్తానుల కూటమి తమతమ పగలు ప్రతీకారాలతో తలపడతారు. తెగిపడే తలలు ఆక్రందనలతో యుద్ధభూమి ధూళి దూసరితమవుతుంది. సమర సన్నాహం, యుద్ధరంగం, యుద్ధ అనంతర పరిస్థితులు ఈ నవల కథా వస్తువు.

విజయనగర రాజధాని మనోహరమైన హంపీ నగరంలో సంబజ్జగౌడ, ముద్దుకుప్పాయిల ప్రేమ మొగ్గ తొడుగుతుంది. సంబజ్జ గౌడ రామరాయలి అంగరక్షకుడు. ముద్దుకుప్పాయి ఓ దేవదాసీ. సంబజ్జ గౌడ తన ప్రభువు రామరాయలు వారితో యుద్ధ క్షేత్రానికేగుతాడు. ఎన్నో యుద్ధాలతో పండిన అనుభవజ్ఞుడు నరపతి రామరాయలపైబడి ఒడిసి పట్టుకుని చంపి బల్లెంపై తల ఎగురవేస్తారు నిజాంషా. దానితో భయపడి పారిపోతున్న మిగతా విజయనగర సైన్యాలను అదుపు చేయడం అసాధ్యం అవుతుంది. తిరుమలరాయతో పాటు యోధానుయోధులు నేలకొరుగుతారు. ఇక లాభం లేదనుకుని కన్ను పోగొట్టుకుని రక్తమోడుతుండగా రాజధాని హంపీ వైపు తన గుర్రాన్ని మరలిస్తాడు తిరుమలరాయ మహారాజు. వందలాది ఏనుగులు, వేలాది గుర్రాలు శత్రురాజుల పరమవుతాయి. సంబజ్జ గౌడ కూడా ముసల్మాను సైనికులకు ఖైదీగా పట్టుబడతాడు.

ఒక పౌర్ణమి రోజున ముద్దుకుప్పాయి తన ఇలవేల్పు శ్రీరంగనాథుడికి ప్రత్యేక అర్చన చేయించి ప్రియసఖుడు సంబజ్జ గౌడ జీవితాన్ని, త్యాగాన్ని, పరుల హితం కోరే అతని గుణగణాలను కీర్తిస్తూ తన కళాకౌశలంతో ఒక నృత్యరూపకాన్ని రూపొందిస్తుంది.

బీజాపూర్ దగ్గర తన భార్య చాంద్ బీబీ స్మారకార్థం అలీఆదిల్ షా ఒక బావిని తవ్వించాలని అనుకుంటాడు. ఈ పనికి కేటాయించిన యుద్ధ ఖైదీలలో సంబజ్జ గౌడ ఉన్నాడు. వీరితో పనిచేయించే పర్యవేక్షకుడు సల్మా అహ్మద్ ఒక సూఫీ తత్వవేత్త అనునూయి. అతడి దయాగుణం వల్ల సంబజ్జ గౌడ ప్రేమకథను ఆలకించి ముద్దుకుప్పాయిని బీజాపూర్ రప్పించేందుకు పూనుకోవడం కథ మలుపు తిరుగుతుంది.

సల్మా అహ్మద్ ఫరూఖీతో కళల పెన్నిధైన అదిల్‌షా సభాప్రాంగణంలో ప్రదర్శన ఇవ్వడానికి ముద్దుకుప్పాయి బృందానికి ఆజ్ఞ అవుతుంది. తన కళానైపుణ్యంతో ఆదిల్ షా మన్ననలు అందడంతో నాటకీయంగా ఆ దేవదాసికి తన ప్రియుడు సంబజ్జ గౌడ బహుమతిగా దక్కుతాడు. దీంతో కథ సుఖాంతం అవుతుంది. రచయిత మారుతి పౌరోహితం కూడా యుద్ధ బీభత్స భయానక వాతావరణం మధ్యలో ప్రేమ బావుటా ఎగురవేయడానికి పడిన శ్రమ నవలలో ఆసాంతం ఆకట్టుకుంటుంది.

- బీవీ రమణ

కవన దోమ

లైట్ వేయగానే వెలుగు మాయమైంది
చిన్న బుచ్చుకున్న చంద్రుడ్ని ఓదార్చడానికి
చీకటి చేయి చాచింది
నిశ్శబ్దం పక పకా నవ్వింది
దోమల హింసధ్వని రాగానికి
బ్యాటు మరణ మృదంగం
పాడింది
గది మౌనంగా ఏడ్చింది...
నెచ్చెలి కాని చలి కచ్చగా
గిచ్చుతోంది
సరిపోని దుప్పటి
సగం కాళ్ళు బైట పెట్టింది..
ఆలోచనల ఆనకట్టలో మెదడు తేలుతోంది
పరుపుపై నిద్ర పొర్లాడుతూ ఉంది
కలవరంతో..కల వరమైంది
పవళింపు సేవకై పరుపు ఆరాట
పడుతోంది
కనికరించని నిద్ర కాలాన్ని
ఆరగిస్తోంది
కాటుక పూసుకున్న చీకటి
తిమిరాన్ని చిలుకుతోంది



-జీపీ. రామ్‌చంద్, కర్నూలు



రచనలకు ఆహ్వానం

'తుంగభద్ర తీరం' శీర్షికకు కవుల నుంచి 15 లైన్లకు మించకుండా కవితలను, పుస్తక సమీక్షలను ఆహ్వానిస్తున్నాం. రచను పంపవలసిన చిరునామా... **'తుంగభద్ర తీరం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

కళారత్నం.. పత్తి ఓబులయ్య

- కళాకారులకు కేరాఫ్ కర్నూలు
- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్



పత్తి ఓబులయ్య దంపతులను సత్కరిస్తున్న టీజీ వెంకటేశ్, గౌరు చరిత, బీవీ రెడ్డి, కళ్యాక్షేత్రం సభ్యులు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కళా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య కళారత్నమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ కొనియాడారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు నుంచి కళారత్న(హంస) పురస్కారం అందుకున్న పత్తి ఓబులయ్యను శనివారం టీజీవీ కళాక్షేత్రంలో ఘనంగా సత్కరించారు. కళాక్షేత్రం కళాకారులు, నగర బలిజ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీ వెంకటేశ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ పత్తి ఓబులయ్య అధ్యాపకుడిగా జీవితం ఆరంభించి, కళల పట్ల తనకు ఉన్న అభిరుచితో నాటక రంగానికే అంకితమయ్యారన్నారు. కళాకారునిగా, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి కళాక్షేత్రానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కళాక్షేత్రం అభివృద్ధికి కష్టపడుతూనే మరోవైపు నాటక ప్రదర్శనల ద్వారా 38 రాష్ట్రస్థాయి నంది పురస్కారాలు, మరెన్నో జాతీయ, రాష్ట్ర పురస్కారాలు సాధించారని, ఇది ఎంతో గొప్ప విషయమని చెప్పారు. జిల్లాలోని కళాకారులందరినీ కలుపుకొని పోతూ కళాక్షేత్రం అభివృద్ధితో పాటూ పేద కళాకారులను ఆదుకోవడంలోనూ ఆయన కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. కులమతాలకు అతీతంగా కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా టీజీవీ కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కళాకారునిగా పత్తి ఓబులయ్య జిల్లా కళారంగ ఖ్యాతిని జాతీయ, రాష్ట్రస్థాయిలో చాటిచెబుతున్నారని అభినందించారు. ఆయనకు కళారత్న పురస్కారం లభించడం ఇతర కళాకారులకు కూడా ఆదర్శవంతమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త, చిత్ర నిర్మాత బీవీరెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య, ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ అరుణాచలం రెడ్డి, జనసేన నాయకుడు చింతా సురేశ్, హెచ్‌సీయూ ప్రొఫెసర్ రాముడు, కాపు సంఘం రాష్ట్ర నేత ఆర్జా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పత్తి ఓబులయ్య, సతీమణి పద్మావతిలను శాలువ, గజమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అదేవిధంగా నగర బలిజ సంఘం నిర్వహణలో వివిధ కళా, నాటక, సాహిత్య, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబులయ్య కుమార్తె డాక్టర్ రాధిక, అల్లుడు డాక్టర్ జీవి రావు, ప్రముఖ డాక్టర్ శంకర్ శర్మ, నగర బలిజ సంఘం నాయకులు డాక్టర్ సోమశేఖర్, గాండ్ల లక్ష్మన్న, మండ్లెం రవి, పెద్దస్వామి, టీజీవీ కళాక్షేత్రం కార్యదర్శి మహ్మద్ మియా, ఇనాయతుల్లా, సంగా ఆంజనేయులు, కే వెంకటేశ్వర్లు, జీవీ శ్రీనివాసరెడ్డి, క్రిష్టఫర్, యాగంటీశ్వరప్ప, రాజారత్నం, రాముడు, రిటైర్డ్ హెచ్ఎం ప్యాలకుర్తి ఎర్రమ పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న టీజీ వెంకటేశ్

గొడుగు నీడలో..



ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎండుతున్న ఎండలతో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులు విలవిల్లాడుతున్నారు. పాములపాడు మండలం కృష్ణారావుపేటకు చెందిన శ్రీహరి ఆసుపత్రిలోని బూత్‌బంగ్లా నుంచి న్యూడయోగ్నస్టిక్ బ్లాక్‌కు ఎక్స్‌రే పరీక్ష కోసం వెళ్లాల్సి వచ్చింది. ఎండ నుంచి రక్షణ పొందేందుకు రోగి కుటుంబ సభ్యులు గొడుగు పట్టి స్ట్రెచర్‌పై ఇలా న్యూడయోగ్నస్టిక్ బ్లాక్‌కు బయలుదేరారు. కాగా ఆర్థో వార్డులకు సమీపంలో ఎక్స్‌రే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

- కర్నూలు హాస్పిటల్ (ఆంధ్రజ్యోతి)

రాయితీకి సేద్యపు యంత్రాలు

(5వ పేజీ తరువాయి)

ఆన్‌లైన్లో ఇప్పటి వరకు కేవలం 611 మంది రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామాల్లో సరైన ప్రచారం, అవగాహన కల్పించకపోవడం వల్ల రైతులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.



ట్రాక్టర్ ద్వారి విత్తనాలు వేసే గొర్రు

పూర్తి ధర.. సబ్సిడీ

ప్రభుత్వం ఇచ్చే రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా అనుమతి పొందిన పలు కంపెనీలు కోటేషన్లు ఇచ్చాయి. మోడల్‌ను బట్టి ఒక్కో కంపెనీ ఒక్కో ధర నిర్ణయించాయి. ట్రాక్టర్ల ద్వారా సేద్యం చేసే పనిముట్ల ధర కనిష్ఠం రూ.14,851, గరిష్ఠంగా రూ.3,31,500 ఉంది. వీటికి సబ్సిడీ రూ.7,425 నుంచి రూ.50 వేల వరకు ఇస్తారు. రోటోవేటర్ ధర కనిష్ఠంగా రూ.79,560, గరిష్ఠంగా రూ.1,45,860 ఉంటే.. రాయితీ ఎంచుకునే కంపెనీ రోటావేటర్ ధరపై రూ.50 వేలకు మించకుండా 50 శాతం ఇస్తారు. పవర్ స్ప్రేయర్ల కనిష్ఠ ధర రూ.9,435 నుంచి గరిష్ఠంగా 41,820 ఉంది. వీటికి రూ.10 వేలకు మించకుండా 50 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుంది. ట్రాక్టర్ ద్వారా పురుగుమందు పిచికారి చేసే స్ప్రేయర్ల ధర కనిష్ఠగా రూ.48,960 కాగా గరిష్ఠంగా రూ.6,88,500 కోటేషన్ ఇచ్చారు. రాయితీ మాత్రం రూ.41 వేలకు మించకుండా 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తున్నది.

ధరల్లో తేడా.. అధికారుల జేబుల్లోకి రాయితీ

రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా కోసం ఆయా కంపెనీలు ఇచ్చిన కొటేషన్ ధరలకు, బయట మార్కెట్‌లో ధరలకు భారీగా తేడా ఉందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్ల పంపిణీకి దరఖాస్తులు స్వీకరించారు. రైతులు ఎక్కువ శాతం 908, 708 నంబరు మోడళ్లను తీసుకోడానికి ఆసక్తి చూపుతున్నారు. వీటి ధర రూ.26,010కు వివిధ కంపెనీలు కొటేషన్ ఇచ్చాయి. అయితే.. బయట మార్కెట్‌లో రూ.21-22 వేలకు మించడం లేదని అంటున్నారు. అంటే ఒక్కో స్ప్రేయర్‌పై రూ.4-5 వేలు తేడా ఉంది. అలాగే. రోటోవేటర్ గరిష్ఠ ధర రూ.1,45,860కు కొటేషన్ ఇచ్చారు. అవే కంపెనీ రోటోవేటర్ రూ.1.15 లక్షలకు మించడం లేదు. ఎమ్మిగనూరుకు చెందిన ఓ రైతు ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకొని రోటోవేటర్ రూ.1.15 లక్షలకు కొనుగోలు చేశారు. దీనిపై రూ.30 వేల వరకు తేడా ఉందని అంటున్నారు. అంటే.. కంపెనీ ఇచ్చిన కొటేషన్లు ఆమోదం తెలిపిన అధికారులకు వాటా ఇవ్వాల్సి రావడంతోనే ధరల్లో భారీగా తేడా ఉంటుందని ఓ కంపెనీ ప్రతినిధి ఒకరు పేర్కొనడం కొసమెరుపు.

స్వర్ణరథంపై ఆది దంపతుల విహారం



స్వర్ణరథంపై ఆదిదేవుడి విహారం

శ్రీశైలం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రంలో శనివారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వర్ణరథంపై భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారు విహరించారు. స్వర్ణరథాన్ని నేత్రశోభితంగా పుష్పాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు, స్వర్ణరథంపై కొలువుదీరిన స్వామి, అమ్మవార్లకు విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహాద్వారం, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు రథోత్సవం సాగింది. స్వర్ణరథం ముంగిట కోలాటం, జానపద కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



నృత్యం చేస్తున్న కళాకారులు

ధర్మసూత్రాలన్నీ లోక కల్యాణార్థమే

- మానవ రూపంలో శ్రీరాముడు ఆచరించి చూపాడు
- పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు



ప్రవచన బోధ చేస్తున్న పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రామాయణ మహాకావ్యంలోని ధర్మసూత్రాలన్నీ లోక కల్యాణార్థమేనని, శ్రీరామచంద్రుడు మానవ రూపంలో వాటిని ఆచరించి చూపారని మహా సహస్రావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచించారు. ఆధునిక కాలంలో సెల్‌ఫోన్ ప్రభావం విద్యార్థులపై తీవ్రంగా పనిచేస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని ఉద్బోధించారు. పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలో భాగంగా, కర్నూలు నెహ్రూనగర్‌లోని శ్రీ సత్యసాయి కళాక్షేత్రంలో శనివారం రాత్రి 'శ్రీమద్ రామాయణం - మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం' అనే అంశంపై గరికపాటి నరసింహారావు ప్రవచనాలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎంతో విలువలతో కూడిన మహాగ్రంథం రామాయణం అని చెప్పారు. రామాయణంలోని పాత్రలు, సందర్భాలు, అనేక ఘటనలను మనం లోతుగా అర్థం చేసుకోవడం ద్వారానే తెలిసి వస్తాయని చెప్పారు. శ్రీరామచంద్రుడు బాల్యం నుంచీ తన సోదరులతో ప్రేమ భావనతోనే ఉన్నాయని, ఆ భావనలు తమ సోదరులు కూడా ఆచరించి, భరతుడు రాముడి వనవాస కాలంలో ఆయన పాదుకలను సింహాసనంపై పెట్టి పాలన చేశారని ఇది కుటుంబ బంధాలను తెలియజేస్తుందని చెప్పారు. అలాగే వాలీ సుగ్రీవుల సంహారంలోనూ వాలిని వధించడంలో చాటుగా బాణం వేయడం తప్పలేదని, కొన్ని సందర్భాలను విజ్ఞతో, వివేకంతో నడుచుకోవాల్సిన అంశాన్ని ఆయన ఉదహరించారు. తల్లిదండ్రులు మార్కులు సాధించే యంత్రాలుగా కాకుండా, సామాజంలో ధైర్యంగా బతికేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, సతీమణి టీజీ రాజ్యలక్ష్మి, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయలక్ష్మి, బీజేపీ నాయకురాలు డాక్టర్ వినీషారెడ్డి, సేవా సంస్థల కన్వీనర్ మాకా అశోక్‌కుమార్, సత్యసాయి సంస్థ జిల్లా అధ్యక్షుడు డి.సాయికృష్ణారెడ్డి, పూర్వ అధ్యక్షుడు సాయిబాబా, సత్యసాయి సేవాదళ్ జిల్లా ఇన్‌ఛార్జి లక్ష్మీసరోజ, యువత విభాగం కోఆర్డినేటర్ గీతావాణి, పట్టాభిరామయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గరికపాటి నరసింహారావు

ఊరి కోసం..

- సేవా కార్యక్రమాల్లో తుగ్గలి నాగేంద్ర
- రూ.15 లక్షలతో నూతన రథం ఏర్పాటు
- రూ.25 లక్షలతో శ్రీరామనవమికి వట్టువస్త్రాలు

తుగ్గలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): గ్రామం అభివృద్ధి కోసం, పేద ప్రజల కోసం తమ వంతు కృషి చేస్తూ... గ్రామ పేరునే తమ ఇంటి పేరుగా మార్చుకుని ప్రజాసేవలో ఉంటున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి దంపతుల సేవలు మరువలేనివి. ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకల్లో సీతారాముల కళ్యాణంతో పాటు వందలాది జంటలకు ఉచిత వివాహాలు చేస్తున్నారు. తాళిబొట్టు, పెళ్లి వస్త్రాలు అందజేశారు.



నూతనంగా చేయించిన రథం

పేదలకు ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు

ఇల్లు లేని పేదల కోసం 12 ఎకరాలను కేటాయించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం దాదాపు రెండెకరాలకు పైగానే స్థలం ఇవ్వడంతో పాటు విద్యాభివృద్ధి కోసం రెండెకరాలు కస్తూర్బా పాఠశాల ఏర్పాటు కోసం స్థలాన్ని ఇచ్చారు.

రూ.40 లక్షలతో శ్రీరామనవమికి ఏర్పాట్లు

శ్రీరామనవమి సందర్భంగా తుగ్గలిలోని ప్రతి ఆడపడుచుకు పట్టుచీర అందించారు. సీతారాములకు రూ.15 లక్షలతో నూతన రథాన్ని చేయించారు. కళ్యాణం, రథోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న తుగ్గలి నాగేంద్ర దంపతులు ఫైల్

ప్రజా సేవకే జీవితం



ప్రజా సేవ చేయడమే మా ధ్యేయం. పేదలకు అండగా ఉంటూ వారి కోసం ఎంత కష్టాన్నైనా భరిస్తాం. తుగ్గలి అభివృద్ధి కోసం ఏమి చేయడానికైనా సిద్దంగా ఉన్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం.

- తుగ్గలి నాగేంద్ర దంపతులు

నిరంతరం సేవా కార్యక్రమాలు



ఆపదలో ఉన్న పేదలందరికీ తుగ్గలి నాగేంద్ర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పేదలకు కష్టం వస్తే తన కష్టంగా భావించి ముందుండి ఆదుకుంటారు.

- రామాంజనేయులు, మాజీ సర్పంచ్, తుగ్గలి

గ్రామంలో అభివృద్ధి పనులు



గత ప్రభుత్వంలో గ్రామానికి ప్రభుత్వ నిధులు రాకున్నా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర తన సొంత నిధులతో పనులు చేయించారు. దాదాపు 670 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు.

- రవిప్రసాద్, సర్పంచ్, తుగ్గలి

అక్షరరాముడు

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ శ్రీరామనవమి పురస్కరిం చుకుని ఎలాంటి గీతలు లేకుండా రామాయణ చరిత్రను తెలుగు అక్షరాలతో రాస్తూ శ్రీరాముని చిత్రం వేశారు. ఈ చిత్రంలో శ్రీరాముడు జననం నుంచి శ్రీరామ పట్టాభిషేకం చిత్రంరూపంలో లిఖించారు.



రామాయణ అక్షరాలతో శ్రీరాముని చిత్రం



చిత్రకారుడు కోటేష్

రాతిపై జగ్జీవన్ రామ్ చిత్రం

నందికొట్కూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రాన్ని ఓ రాతిపై నందికొట్కూ రుకు చెందిన ఆర్ట్ శ్రీనివాసులు పెయింట్ వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. శనివారం జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా చిత్రకారుడు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు రాయిపై పెయింట్ వేశారు.



రాయిపై డా.బాబు జగ్జీవన్‌రామ్ చిత్రాన్ని వేసిన చిత్రకారుడు ఆర్టు శ్రీనివాసులు

సంపులో పడి బాలుడి మృతి



వరుణ్ తేజ్ (ఫైల్)

ఆదోని రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల బాలుడు ఇంటి ముందున్న నీటి సంపులో పడి మృతి చెందాడు. ఈ ఘటన శని వారం ఆదోని మండలం దొడ్డనగేరి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గిరి బాబు, లక్ష్మి దంపతులకు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడ పిల్ల ఉన్నారు. రెండేళ్ల బాలుడు వరుణ్ తేజ్ శనివారం ఇంట్లో ఆడుకుంటుం డగా, ఇంటి వద్ద ఏర్పాటు చేసుకున్న సంప నుంచి తల్లి లక్ష్మి నీటిని ఇంట్లోకి తెస్తోంది. ఆమె ఇంట్లోకి వెళ్లినప్పుడు బాలుడు ఆడుకుంటూ, మరో తలుపు ద్వారా బయటకెళ్ళి ప్రమాదవశాత్తు సంపులో పడిపోయాడు. ఇంట్లో కొడుకు కనిపించకపోవడంతో తల్లి పరు గున బయటకు వెళ్లి వీధిలో, పొరుగు ఇళ్లలో వెతికింది. ఎంతకీ కనిపించ కపోవడంతో సంపులో వద్దామోనని చూసింది. సంపులో బాలుడు కని పించాడు. చుట్టు పక్కల వారు వచ్చి బాబును బయటకు తీశారు. అప్ప టికే బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. పెద్దతుంబళం పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

గూడ్స్ రైలు కింద పడి వ్యక్తి మృతి

ఆదోని, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణంలో అరుణ్ జ్యోతి నగర్ కాలనీకి చెందిన ముల్లా నూర్ అహ్మద్ (32) అనే వ్యక్తి గూడ్స్ రైలు కిందపడి మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ గోపాల్ తెలిపిన వివరాల మేరకు ముల్లా నూర్ అహ్మద్ క్రాంతి నగర్ దగ్గర రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీ కొన్నారు. ఈ ప్రమా దంలో నూర్ అహ్మద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పిడుగుపాటుకు పొట్టేళ్లు మృతి

చిప్పగిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): చిప్పగిరి మండలంలోని సంగా లలో శనివారం తెల్లవారు జామున పడిన పిడుగు పాటుకు రైతు సురాక ర్ కు చెందిన 6 పొట్టేళ్లు మృతి చెందాయి. రూ.లక్షల్లో నష్టం రావడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరు అవుతోంది. మండలంలో కొన్ని గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలిక పాటి వర్షం కురిసింది. ఈ కారణంగా పొలాల్లో ఆరేసిన మిరప వర్షానికి తడవడంతో రైతులు ఆందోళన చెందారు. పంటను కాపాడేందుకు నానాకష్టాలు పడ్డారు.

కారుణ్య నియామకాలను భర్తీ చేయాలి

● ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వీసీహెచ్ వెంగళ్‌రెడ్డి

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు త్వరగా భర్తీ చేయాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వీసీహె చ్ వెంగళ్‌రెడ్డి, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. వెంకటేశ్వ ర్లును చాంబర్‌లో కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో కర్నూలు సిటీ అధ్య క్షుడు ఎంసీ కాశన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆళ్ల శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కేసీహెచ్ కృష్ణుడు, జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సున్నిపెంటలో రెండు చిరుతలు

సున్నిపెంట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సున్నిపెంటలోని ఏపీ జెన్కో రైట్ బ్యాంక్ కాలనీ వద్ద శనివారం తెల్లవారు జామున రెండు చిరుతలు సంచరించాయి. రెండు చిరుతలు సంచరిస్తున్న వీడియోలు అక్కడి సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. ఒకే సారి రెండు చిరుత పులులు సంచరించ డంతో రాత్రి సమయంలో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చిరుత ఓ ఇంట్లోకి చొరబడి శునకాన్ని చంపి తీసుకెళ్లింది. మళ్లీ తాజాగా రెండు చిరుతలు సంచరించడంతో ప్రజలు బయటకు రావాలంటేనే బెంబేలెత్తుతున్నారు. అటవీ శాఖ అధికారులు చిరుతలను బంధించాలని ప్రజలు కోరుతున్నారు. శివారు ప్రాంతాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

రైతుబజార్లలో దళారుల ఏరివేత

● పోలీసుల రంగ ప్రవేశం

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లలో దళారుల కథనానికి స్పందన వచ్చింది. శనివారం సీ. క్యాంపు రైతుబజా ర్లలో దళారుల ఏరివేత మొదలైంది. ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణమ్మ, హార్టిక ల్చర్ అసిస్టెంట్ శివకుమార్, త్రీటౌన్ సీఐ, పోలీసులను పిలిపించి దళా రుల ఏరివేత మొదలు పెట్టారు. 15 మంది దళారులను బయటకు పంపించారు. ప్రతిరోజు ఏరివేత కొనసాగుతుందని సీఐ, ఎస్టేట్ ఆఫీసర్ తెలిపారు. ఎవరైనా దౌర్జన్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. నెక్కూరితోకూర్లు శ్రీనివాసరెడ్డి, గురువయ్య, చిన్న స్వా మి, హనుమంతు, గోపాల్ ఈ సందర్భంగా దళారులను బయటకు పంపి రైతులకు చోటు కల్పించారు.

ఏపీ ఎం హెచ్చరిక: కర్నూలు నగరంలో మూడు రైతుబజార్లు, ఆదో నిలో ఒకటి ఉన్నాయి. రైతులకు మాత్రమే ఈ రైతుబజార్లలో కూరగా యలు అమ్ముకోవడానికి అవకాశం ఉంది. అయితే కొన్ని రైతుబజార్లలో రైతులు రాకపోవడం వల్లనే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పొదుపు లక్ష్మి మహిళలు కూరగాయలు అమ్ముకునేందుకు అవకాశం కల్పించారు. శనివారం సీ.క్యాంపు రైతుబజారులో దళారుల ఏరివేత ప్రారంభించారు.

యువకుడి ఆత్మహత్య

మద్దికెర, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన ఆంజనేయులు (36) శనివారం ఆత్మహత్య చేసుకు న్నాడు. వివరాలిలా.. ఆంజనేయులుకు భార్య లక్ష్మి, కుమారుడు, కూతురు ఉన్నారు. మూగజీవాలు పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ద్విచక్ర వాహనం పేసుకుని ఇంటి నుంచి వెళ్లాడు. మద్దికెర గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అటువైపు వెళ్తున్న ప్రజలు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయకుమార్ నాయక్ తెలిపారు.

వైసీపీ నేతపై హత్యాయత్నం



ఇందూరు ప్రతాపరెడ్డి (ఫైల్)



నంద్యాల జీజీహెచ్‌వద్ద రోదిస్తున్న బంధువులు

- సీతారామాంజనేయ ఆలయంలో కత్తులతో దాడి
- శిరివెళ్ల మండలం గోవిందపల్లెలో ఘటన
- గ్రామంలో పాత కక్షలతోనే హత్యాయత్నం
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా

శిరివెళ్ల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామంలో వైసీపీ నాయకుడిపై హత్యాయత్నం ఘటన కల కలం రేపింది. ఎనిమిదేళ్లుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రామంలో హఠాత్తుగా చోటు చేసుకున్న ఘటనతో గోవిందపల్లె ఉలిక్కిపడింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు... గోవిందపల్లె గ్రామానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ ఇందూరి ప్రతాప్‌రెడ్డిపై శనివారం ఉదయం హత్యాయత్నం జరిగింది. ప్రతి శనివారం లాగానే గ్రామం లోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించే దుకు వెళ్లిన ఇందూరి ప్రతాప్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన గంగ దాసరి రవిచంద్రారెడ్డి అనే వ్యక్తి మరోకరితో కలిసి ఆలయంలోకి ప్రవేశించి కత్తులతో దాడి చేశారు. ప్రతాప్‌రెడ్డి తలపై, మెడ మీద కత్తులతో తీవ్రంగా గాయపరిచారు. ఆలయంలో ఉన్న మరో వ్యక్తి గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడినుంచి పరారయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రతాప్‌రెడ్డిని స్థానికులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం నంద్యాలలోని ఓ ప్రైవేట్ వైద్యశా లకు తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన వెంకట కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగాదాసరి రవిచంద్రారెడ్డితో పాటు మరొకరిపై కేసు నమోదు చేసినట్లు శిరివెళ్ల ఎస్ఐ చిన్న పీరయ్య తెలిపారు.

● ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

గోవిందపల్లెలో ప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిన ఘటనాస్థ లాన్ని ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పరిశీలిం చారు. నిందితులు ఆలయంలోకి ప్రవేశించిన తీరు, హత్యాయత్నం, తదితర వివరాలను ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గ్రామానికి చెందిన గంగదాసరి రవిచంద్రారెడ్డి, మరో వ్యక్తి కలిసి ఇందూరి ప్రతాపరెడ్డిపై కత్తులతో దాడి చేసి ఇద్దరూ కలిసి బైక్‌పై పారిపోయారన్నారు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రతాప్‌రెడ్డి పరిస్థితి నిల కడగా ఉందన్నారు. దాడి ఘటనను అన్ని కోణాల్లో విచారిస్తున్నా మని నిందితులను పట్టుకునేందుకు బృందాలను నియమించినట్లు ఎస్పీ వెల్లడించారు.

● ఆలయం పక్కనే పోలీస్ పికెటింగ్

గోవిందపల్లె గ్రామంలో 2017 మే నెలలో జంట హత్యలు జరి గాయి. ఇందులో గంగుల వర్గానికి చెందిన మండల నాయకుడు ఇందూరి ప్రభాకర్‌రెడ్డి(మాజీ ఎంపీపీ) దారుణ హత్యకు గుర య్యారు. అప్పటి నుంచి గ్రామంలో పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం హత్యాయత్నం జరిగిన ఇందూరి ప్రతాప్‌రెడ్డికి ఇందూరి ప్రభాకర్‌రెడ్డి స్వయాన సోదరుడు. ఎనిమిదేళ్లుగా గ్రామంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్న ప్పటికీ అదే కుటుంబంలోని మరో వ్యక్తి ప్రతాప్‌రెడ్డిపై హత్యా యత్నం జరగడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు గ్రామంలో పోలీసు బలగాలు మోహరించాయి.

నంద్యాల జీజీహెచ్‌వద్ద ఉత్కంఠ

నంద్యాల హాస్పిటల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత ఇందూరు ప్రతాపరెడ్డిపై జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథరెడ్డి నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆస్పత్రికి తరలిరావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తవాతావరణం నెలకొంది. గంగుల నాని బాధితు డిని పరామర్శించిన అనంతరం పోలీసులు, వైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్యం కోసం ఆయనే దగ్గరుండి ఉదయానంద ఆస్పత్రికి తీసుకువెళ్లారు. దాడిజరిగిన వెంటనే బాధితుడి బంధువులు అంబులెన్స్‌లో నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పోలీసు బలగాలు ఆస్పత్రికి చేరుకొని పరి స్థితిని అదుపుచేశారు. బాధితుడిని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ పీపీనా గిరెడ్డి, వైసీపీ నాయకుడు మధుసూదనరెడ్డి పరామర్శించారు.

హత్యారాజకీయాలు సహించం : గంగుల నాని

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో హత్యారాజకీయాలను సహించేదిలేదు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటాం. మా ప్రాణాలమీ దకువస్తే చూస్తూ ఊరుకోం. రౌడీషీటర్ ఆగడాలను అరికట్టలేకపో వడం దారుణం. మా వాళ్లకు ఏదైనా జరిగితే ప్రతీకార చర్యలకు వెనుకాడం. గతంలో గోవిందపల్లె గ్రామంలో బాధితుడి అన్న ఇందూరు ప్రభాకర్‌రెడ్డి, బావ శ్రీనివాసరెడ్డిల హత్యకేసులో ప్రధాన సాక్షి ఇందూరు ప్రతాపరెడ్డిని హతమార్చేందుకు కుట్రపన్నారు. ఈ సంఘటనపై పోరాటం చేస్తాం.



ఇందూరు ప్రతాపరెడ్డిని పరామర్శిస్తున్న ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

ఆరోగ్యం బాగు చేస్తామని బురిడీ..

- 3 తులాల బంగారం, 66 తులాల వెండి, రూ.2,500 నగదు అపహరణ
- మాధవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



బాధితురాలి గృహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ విజయకుమార్

మంత్రాలయం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వగ రూరు చిట్టెమ్మ, ఆమె అత్త మరియమ్మను ఓ దొంగ స్వామిజీ ఆరో గ్యం బాగు చేస్తామని నమ్మించి బురిడీ కొట్టించాడు. వారి దగ్గర ఉన్న 3 తులాల బంగారు ఆభరణాలు, 66 తులాల వెండి, రూ.2,500 నగదు అపహరించుకుని వెళ్లాడు. బాధితులు మాధ వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 15 రోజుల కింద గ్రామ ఉప సర్పంచ్ వగరూరు చిట్టెమ్మ తన ఇంటి వద్ద ఉండగా.. ఓ మహిళ కమ్మలు, గాజులు అమ్ముకుంటూ వచ్చి చిట్టెమ్మను పరి చయం చేసుకుంది. తనకు తెలిసిన స్వామిజీ ఒకరు ఆరోగ్యం బాగు చేస్తారని.. ఆయన చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నారని, ఆయన వివ రాలు చెప్పి, ఆయన వస్తే తనకు తెలియజేయాలని కోరింది. శుక్రవారం ఉదయం మరోసారి ఆ మహిళ చిట్టెమ్మను కలిసి స్వామిజీ కనిపించారా? అని ఆరా తీసింది. శనివారం ఉదయం చిట్టెమ్మ ఇంటి వద్ద సదరు స్వామిజీ కనపడటంతో చిట్టెమ్మ గుమ నించి.. నీ కోసం ఓ మహిళ వెతుకుతున్నదని చెప్పి ఇంట్లోకి ఆహ్వా నించింది. చిట్టెమ్మ కుటుంబం కష్టాల్లో ఉన్నదని, పూజలు చేసి తీరుస్తానని స్వామిజీ చెప్పాడు. ఆయన మాటలు చిట్టెమ్మ నమ్మిం ది. మంత్రించిన బియ్యం, పసుపు, కుంకుమతో స్వామిజీ పూజలు చేశాడు. అందులో వెండి, బంగారు వస్తువులు ఉంచితే మీకు ప్రాణ హాని తప్పుతుందని నమ్మించి ఓ టిఫిన్ బాక్సులో వాటిని పెట్టిం చాడు. ఆ తర్వాత ఆ బాక్సును సాయంత్రం 5.05 గంటలకు తెరిచి చూడాలని, ఆ బంగారు వెండి వస్తువులను పాలలో కలిపి ఆ పా లను ఆనారోగ్యంతో ఉన్న వారందరూ తాగితే బాగుపడతారని నమ్మిం చాడు. సాయంత్రం బాక్సు తెరిచి చూస్తే బంగారు, వెండి కనిపిం చలేదు. మోసపోయామని గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విజయకుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా మోసం చేసిన స్వామిజీ ఆచూకీ తెలు సుకుంటున్నామని అన్నారు. చిట్టెమ్మవి 50 తులాల వెండి కడియా లు, 16 తులాల వెండి పట్టీలు, రెండు జతలు బంగారు కమ్మలు, బుడి కడ్డీలు, ఆమె అత్త మరియమ్మవి ఒకటిన్నర తులాల పూస్తె లు, 13గ్రాముల గుండ్లు, కమ్మలు అపహరణకు గురైనట్లు పోలీ సులు తెలిపారు.

అక్రమ తవ్వకాలపై అటవీ అధికారుల దాడులు

ఓర్వకల్లు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని లొద్దిపల్లె అటవీ ప్రాంతంలో 'ఎర్రమట్టిని యథేచ్ఛగా తవ్వేస్తున్నారు' అన్న శీర్షికతో ఈ నెల 2వ తేదీన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అటవీ అధికారులు శనివారం దాడులు చేసి నాలుగు ట్రాక్టర్లు, ఒక ఎక్స్‌కా వేటర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు ఓబులేసు, లక్ష్మయ్య, బీట్ ఆఫీసర్లు శకుంతల, రేణుక, నాగేశ్, కృష్ణ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ మహో న్నత వ్యక్తి అని నంద్యాల డీసీసీ అధ్యక్షుడు జె.లక్ష్మీనరసింహ యాదవ్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహా నికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహయాదవ్ మాట్లాడుతూ దేశంలో విద్యా, వైద్య, సామాజిక ఆర్థిక, రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయాలను అనుసరించా లని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిపోగు రాజ్‌కుమార్, అనంతరత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండ్లెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెం దగా, మరొకరు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలివీ.. నందికొట్కూరు పట్టణానికి చెందిన వెంకటరమణ అలియాస్ మార్క్(35), రవి అనే యువకుడు కలిసి నందికొ ట్కూరుకు వెళ్లారు. తిరిగి మండ్లెం గ్రామానికి వస్తుండగా మండ్లెం సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను ఢీకొనడంతో మార్క్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ రవిని కర్నూలు వైద్యశాలకు తరలిం చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వెంకటరమణకు భార్య, మూడేళ్ల కుమారుడు ఉన్నారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ

కర్నూలు క్రైం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధనలక్ష్మీనగర్‌లో భారీ చోరీ జరిగింది. ఉపాధ్యా యుడు చంద్రశేఖర్ రెడ్డి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ.12 లక్షల విలువైన సొత్తును అపహరించారు. చంద్రశేఖర్‌రెడ్డి కల్లూరు జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల దాకా కుటుంబ సభ్యులతో కలిసి కబుర్లు చెప్పుకొన్నారు. ఆ తర్వాత తెల్లవారుజా మున 3 గంటల ప్రాంతంలో చంద్రశేఖర్ రెడ్డి భార్య నిద్రలేచి చూస్తే ఇళ్లంతా చిందరవందరగా ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి బయట ఉన్న గ్రిల్‌ను తొలగించి ఇంట్లోకి వచ్చి పడకగదిలో ఉన్న డ్రెస్సింగ్ టేబుల్‌లోని తాళాలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. మరో బెడ్ రూంలో ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న ఏడున్నర తులాల బంగారు నగలు, రూ.5.5 లక్షల నగదు, కొంత వెండి నగదు దోచుకెళ్లినట్లు బాధితుడు ఉదయాన్నే పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ శేషయ్య, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. ఫింగర్ ప్రింట్, డాగ్‌స్క్వాడ్ వివరాలు సేకరించారు. పోలీసులు స్థాని కంగా ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నంచర్ల-గుంతకల్లు మధ్య రైల్వే డబుల్ లైన్

● భూసేకరణకు శ్రీకారం చుట్టిన రైల్వేశాఖ

కర్నూలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా గుంత కల్లు రైల్వే జంక్షన్ మల్లప్పగేటు నుంచి కర్నూలు జిల్లా నంచర్ల మధ్య రైల్ ఓవర్ రైల్ (ఆర్ఓఆర్) డబుల్ లైన్ రైలు మార్గం నిర్మా ణానికి రైల్వే శాఖ శ్రీకారం చుట్టింది. అవసరమైన భూసేకరణ కోసం గతంలోనే నోటిఫికేషన్ జారీ చేయగా.. పలు అభ్యంతరాలు తలెత్తాయి. ఆ అభ్యంతరాలను సరి చేసి రైల్వే నిర్మాణానికి అవసర మైన భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసింది. గుంతకల్లు రైల్వే జంక్షన్ మల్లప్ప గేటు నుంచి జిల్లాలోని మండల కేంద్రం చిప్పగిరి, దౌలతాపురం, నంచర్ల మధ్య ఈ ఆర్ఓఆర్ డబుల్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం చిప్పగిరి గ్రామంలో 27 మంది రైతుల నుంచి 26.67 ఎకరాలు, దౌలతాపురంలో 21 మంది రైతుల నుంచి 8.08 ఎకరాలు, నంచర్ల గ్రామంలో ఒక రైతు నుంచి 0.10 ఎకరాలు కలిపి 34.65 ఎకరాల భూసేకరణ చేయనున్నారు. పత్తికొండ ఆర్డీవో పర్యవేక్షణలో భూసేకరణ చేపడుతున్నట్లు రైల్వే అధికారులు నోటీ సులో పేర్కొన్నారు.

త్వరలో అందుబాటులోకి త్రీడీ కలర్ డాప్లర్ ఎకో మిషన్

● రూ.61 లక్షలతో పెద్దాసుపత్రిలో ఏర్పాటుకు సన్నాహాలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గుండె జబ్బుల విభాగం (కార్డియాల జీ)లో రూ.61 లక్షల విలువైన అత్యాధునిక త్రీడీ కలర్ డాప్లర్ ఎకో మిషన్ త్వరలో అందుబాటులోకి వస్తుందని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డా.కె.వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం కార్డియాలజీ విభా గంలోని క్యాత్‌ల్యాబ్ సెమినార్ హాల్‌లో కార్డియాలజీ ప్రొఫెసర్ డా.పి.చంద్రశేఖర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కార్డియాలజీ విభాగాన్ని అంచెలంచె లుగా డా.పి.చంద్రశేఖర్ అభివృద్ధి చేశారని, స్టెమీ ప్రోగ్రాం ద్వారా మారుమూల ప్రాంతాలకు చెందిన రోగులకు క్షణాల్లో వైద్యం అంది స్తున్నట్లు తెలిపారు. స్టెమీ ప్రోగ్రాం ద్వారా హార్ట్ అటాక్ బాధితులకు 10 నిమిషాల్లో వైద్యం అందుతుందన్నారు. కొత్తగా వచ్చిన కలర్ డాప్లర్ త్రీడీ ఎకోమిషన్‌తో చిన్నారుల నుంచి పెద్దల వరకు పుట్టు కతో వచ్చే గుండె రంధ్రాలకు చికిత్స అందించవచ్చని తెలిపారు. కలర్ డాప్లర్ ఎకోమిషన్‌ను త్వరలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీభ రత్ ప్రారంభిస్తారన్నారు. కార్డియాలజీ ప్రొఫెసర్ డా.పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కొత్త క్యాత్‌ల్యాబ్ 2003 నవంబరు 21న ప్రారంభమై దని ఇప్పటి వరకు 1500 ప్రొసీజర్స్ చేసినట్లు తెలిపారు. సీఏజీ కేసులు 1274, పీటీసీఏ 487, తాత్కాలిక పేస్‌మేకర్ ఇన్సర్షన్-30, పర్మనెంట్ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్-6, రినాల్‌యాంజియో ప్లాస్టీ-2 చికిత్సలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కార్డియాలజీ విభాగపు ఇన్‌చార్జి హెచ్‌వోడీ డా.లక్ష్మీబాయి, కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.ప్రశాంత్, డా.లలిత కుమారి, డా.కిరణ్ కుమార్ రెడ్డి, డా.రాజకుమార్, పీజీ వైద్య విద్యార్థులు డా.శ్రీకాంత్, డా.రవికిషోర్, డా.నవాజ్ పాల్గొన్నారు.

మహానందిలో ప్రముఖులు



నంద్యాల ఆర్డీఓ చల్లా విశ్వనాథ్ దంపతులను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

మహానంది, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో శనివారం పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిలో నంద్యాల ఆర్డీఓ చల్లా విశ్వనాథ్ కుటుంబ సభ్యులతో క్షేత్రా నికి రాగా ఏఈఓ యర్రమల్లి మధు ఆధ్వర్యంలో అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆదివిధంగా నంద్యాల డీఈఓ పేట్ జనివల్లా, గుంతకల్లు రైల్వే డీఆర్ఎం సీఎస్ గుప్తా, సీనియర్ డీఎసీఓ చంద్రశే ఖర్‌తో పాటు సీనియర్ డీఓఎం శ్రవణకుమార్‌లు మహానంది ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ప్రాంగణం లోని కళ్యాణమండపంలో వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ అధికారులు శాలువాలతో సన్మానించి, ప్రసాదాలు అందచేసారు. వీరి వెంట పంచాయితీ కార్యదర్శి కలువ బాస్కర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు


వర్కూరులో విద్యుద్దీపాలంకరణలో రామాలయం

కోడుమూరు రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలను ముస్తాబు చేశారు. మండలంలోని అమడగుంట్ల, క్రిష్టాపురం, వర్కూరు, ప్యాలకుర్తి గ్రామాల్లో ఆలయాలను మామిడి, పూల తోరణాలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆయా గ్రామాల్లో సీతారాముల కల్యాణం అనంతరం అన్నదానం నిర్వహించనున్నారు. అమడగుంట్లలో సాయంత్రం ప్రభపై కల్యాణరాముడిని ఊరేగిస్తారు. వర్కూరు దళితవాడలో వెలసిన రామాలయంలో కల్యాణం అనంతరం ఉత్సవమూర్తులను రథంపై ఊరేగించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఓర్వకల్లు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని ఓర్వకల్లు, కన్నమడకల, పూడిచెర్ల, నన్నూరు, హుశేనాపురం, సోమయాజులపల్లె, శకునాల, తదితర గ్రామాల్లో శ్రీరామనవమిని వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్



పట్టాలు అందుకున్న చిన్నారులతో టీజీ వెంకటేశ్

కర్నూలు ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. శనివారం స్థానిక శ్రీలక్ష్మీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్, పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ పిల్లలకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈసందర్భం గా చిన్నారులకు టీజీ వెంకటేశ్ క్విజ్ నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మి విద్యాసంస్థల డైరెక్టర్ దీక్షిత్, దీపకాంత్, సర్వేపల్లి పాఠశాలల విద్యాసంస్థ కరస్పాండెంట్ శేషన్న, మాధవీలత, అరుణశ్రీ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ..: స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన ఈ-కిడ్స్, ఈ-శాంప్స్ విభాగం గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి హాజరై మాట్లాడారు. ఏజీఎం రమేష్ కుమార్, క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్‌బాషా, శ్రీనివాసురెడ్డి, అరుణ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

కల్లూరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం 31వ వార్డు షరీన్‌నగర్, బి.క్యాంపు ప్రభుత్వ బీసీ హాస్టల్లో ఆయన విగ్రహానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ యాదవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, 31, 29వ వార్డు టీడీపీ ఇన్‌చార్జిలు శైలజాయాదవ్, శ్రీనివాసరావు, రాంబాబు, క్యాతూరు మధు పాల్గొన్నారు.

● **విద్యుత్ భవన్‌లో..** విద్యుత్ భవన్‌లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎస్ఈ ఎం.ఉమాపతి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్ఏఓ చిన్నరాఘవులు, టెక్నికల్ డీఈ ఓబులేసు, ఏడీఈ విజయకుమార్, ఈఈ పద్మ పాల్గొన్నారు.

కర్నూలు ఎడ్యుకేషన్: బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘసంస్కర్త పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత కొనియాడారు. శనివారం స్థానిక ఐదు రోడ్ల కూడలి జంక్షన్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడు మూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు, మాల సంఘం విద్యార్థి నాయకులు వెంకటేశ్, ప్రకాష్ మాదిగ, డీఎస్పీ మహబూబ్ బాషా, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

● స్థానిక బి.క్యాంపు బాలికల వసతి గృహ సముదాయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ నవ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మి, డీఎస్పీ మహబూబ్ బాషా, వసతి గృహ సంక్షేమ అధికారి బెన్నమ్మ, రజిని పాల్గొన్నారు.

● పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పీఆర్‌టీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు రవిప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్లు బాబురావు, ఆదినారాయణరెడ్డి, మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు రమణయ్య, కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరయ్య పాల్గొన్నారు.

● స్థానిక ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ మహబూబ్‌బాషా హాజరై ప్రసంగించారు. అధ్యాపకులు రామకృష్ణ, మల్లికార్జున, విజయశేఖర్, కృష్ణమోహన్, ఉల్గోజీరావు, గిరిజారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఎ.క్యాంపు షైఫర్ ఫార్మసీ కళాశాలలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.మహా లక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ కాసర్ల సురేష్ పాల్గొన్నారు.

● స్థానిక మాధవనగర్ రవీంద్ర ఇంగ్లీషు మీడియం పాఠశాల, రెవెన్యూ కాలనీలో రవీంద్ర టాలెంట్ పాఠశాలలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శారదదేవి, కోఆర్డినేటర్ బాలు, సుబద్ర, నాగేంద్ర, సౌజన్య, అక్తర్‌బేగం పాల్గొన్నారు.

కర్నూలు లీగల్: కర్నూలు బార్ అసోసియేషన్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ న్యాయవాది వై.జయరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.హరినాథ చౌదరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, గ్రంథాలయ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కర్నూలు క్రైం: స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుశేన్‌పీరా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఏఆర్ అడిషినల్ ఎస్పీ కృష్ణమోహన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు.

కర్నూలు న్యూసిటీ: నగరంలోని ఆర్ఎస్ కూడలిలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పలువురు రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఆర్ఎస్ కూడలిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒకటో వార్డు కార్పొరేటర్ షాసావలి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

● సామాజిక అంతరాలను అధిగమించి రాజకీయంగా ఎదిగిన స్ఫూర్తిదాత జగ్జీవన్‌రామ్ అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు అన్నారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యేసురాజు, భాస్కర్, రమణ, అబుబాకర్ పాల్గొన్నారు.

● జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసరరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారులు సరస్వతి, మురళీమోహన్‌రెడ్డి, జితేంద్ర, బసవశేఖర్, పుల్లయ్య పాల్గొన్నారు.

● కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రవీంద్రబాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎంఈ శేషసాయి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.విశ్వేశ్వరరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చండీప్రసాద్, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

కర్నూలు అర్బన్: నగరంలోని పోస్టల్ కాలనీలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం లక్ష్మీ ప్రశాంత్, డి.దివాకర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు రోహిత్, చిన్న, సునీల్, నిరంజన్ పాల్గొన్నారు.

● రాయలసీమ యూనివర్సిటీలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రెక్టార్ ఎన్‌టీకే నాయక్, పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నగర పార్టీ అధ్యక్షుడు షేక్ జిలానీ బాషా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, దామోదరం రాధాకృష్ణ, అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, ప్రమీల, లాజరస్ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: ఓర్వకల్లులోని ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ రంగనాథగౌడు టీడీపీ మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు: గూడూరులో కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షుడు కొమ్ము శేషన్న అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రేపల్లె పెద్దబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐటీయూ నాయకులు దానమన్న, శాంతన్న పాల్గొన్నారు.

సి.బెళగల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి తహసీల్దార్ పురుషోత్తం పాల్గొన్నారు.


జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత


జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు


నివాళులర్పిస్తున్న జడ్పీ సీఈఓ, ఏఓలు



నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



ఆర్‌యూలో మాట్లాడుతున్న అధికారులు


కార్పొరేషన్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్


ఓర్వకల్లు ఎంపీడీవో కార్యాలయంలో...


గూడూరులో..

హైకోర్టు జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు


హైకోర్టు జడ్జి జస్టిస్ ఎ.హరిహరనాథ శర్మకు బొకే అందజేస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు

కర్నూలు లీగల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ హరిహరనాథశర్మను ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.హరినాథచౌదరి, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి ఎం.బాలసుబ్రహ్మణ్యం న్యాయమూర్తిని కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి నూతన ఎన్నికైన సభ్యులను పరిచయం చేశారు.

సంస్కృత భాషను సులభంగా నేర్చుకోవచ్చు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): సంస్కృత భాషను సులభంగా నేర్చుకోవచ్చునని ఢిల్లీ కేంద్రీయ సంస్కృత విశ్వ విద్యాలయం అధ్యాపకుడు, శిక్షణల కోఆర్డినేటర్ జీ సుబ్ర హ్మణ్యం అన్నారు. శనివారం నగరంలోని బుధవారపేటలోగల కేశవ్ మెమోరియల్ హైస్కూల్‌లో, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కృత భాష సర్టిఫికెట్ కోర్సుల శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంస్కృత భాష నేర్చుకోవాలనే వారికి ఇది ఒక చక్కని అవకాశమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు హరిణి పగడాల, సంస్కృత భారతి నగర అధ్యక్షుడు గుబ్బ బాలస్వామి, ప్రచారకుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.

వైన్‌షాపులో చోరీ

కర్నూలు క్రైం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఉన్న పీఆర్ వైన్స్ షాపులో దొంగతనం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు షాపు తాళాలు పగులకొట్టి వైన్‌షాపులో ఉన్న రూ.8వేలు విలువైన మద్యం బాటిళ్లను చోరీ చేశారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారించారు.

● **ట్రావెల్స్ దుకాణంలో.. :** నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏపీఎస్‌పీ క్యాంపు ఎదురుగా బీఆర్ఎస్ ట్రావెల్స్ దుకాణంలో దుస్తులు ఉన్న రెండు సంచులు చోరీ చేశారు. నగరంలోని ఓ దుస్తుల దుకాణానికి ఈ సంచులు పార్సిల్‌గా వచ్చాయి. వీటితోపాటు మరికొన్ని కూడా ట్రావెల్స్ దుకాణానికి వచ్చాయి. నిర్వాహకులు తమకు వచ్చిన పార్సిల్స్‌ను ఉదయం పరిశీలిస్తే రెండు దుస్తుల సంచులు చోరీ అయినట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు పరిశీలిస్తే ఓ యువకుడు ఆ సంచులను చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆలయ భూములను కాపాడాలి: బీజేపీ

సి.బెళగల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఆలయ భూములను భూకాబ్జాదారుల నుంచి కాపాడాలని కోడుమూరు బీజేపీ సీనియర్ నాయకుడు గోపాల్ కోరారు. శనివారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో ఆలయ భూములు ఎక్కడ ఉన్నాయని దేవదాయ శాఖ అధికారులకే అంతు చిక్కడం లేదని, గూడూరు, కోడుమూరు, కర్నూలు మండలలాలో కొందరు బడా నాయకులు ఆలయ భూములను పట్టాదారుల పాసుబుక్‌లను తమ పేర్లమీద చేసుకుని దర్జాగా అనుభవిస్తున్నారన్నారు. ఆలయ భూములను కాపాడాలని దేవదాయశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఈసమావేశంలో బీజేపీ నాయకులు ఉశేని, దేవన్న, రాముడు, లింగన్న, వెంకటేశ్వర్లు, దస్తగిరి పాల్గొన్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ సెర్చ్


వీకర్ సెక్షన్ కాలనీలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కర్నూలు క్రైం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఎస్పీ ఆదేశాల మేరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సీఐలు, ఎస్ఐలు స్పెషల్ పార్టీ, ఆర్ముడు పోలీసులు బృందాలుగా ఏర్పడి కాలనీలోని రౌడీషీటర్లు, అనుమానితుల ఇళ్లలో తనిఖీలు చేశారు. ఆయా వీధుల్లో కవాతు నిర్వహించారు. తనిఖీల్లో ఎరుకలి నరసింహ వద్ద 20 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే వాహనపత్రాలు సరిగా లేని 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డీఎస్పీ బాబు ప్రసాద్ కాలనీ ప్రజలతో మాట్లాడుతూ ఎవరూ కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్లరాదన్నారు. కార్యక్రమంలో నాలుగో పట్టణ సీఐ మధుసూదన్‌గౌడు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, కోడుమూరు సీఐ తబ్రేజ్, సబ్ డివిజన్ ఎస్ ఐలు, పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు అభినందనలు

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన ఆవుల ఉషారాణిని జనసేన ప్రతినిధులు అభినందనలు తెలిపారు. శనివారం ఆమెను జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేత చింతా సురేష్‌బాబు సన్మానించారు. నాయకులు జగదీష్, కరణం పాల్గొన్నారు.

కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

కర్నూలు లీగల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షుడు ఈ.దేవేంద్రగౌడ తెలిపారు. శనివారం స్థానిక యునై టెడ్ క్లబ్‌లో జరిగిన ఉద్యోగుల సమావేశంలో అధ్యక్షుడిగా ఈ.దేవేంద్రగౌడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.గోపాల్, ఉపాధ్యక్షుడుగా జీ.వేణుగోపాల్‌రావు, కోశాధికారిగా ఎం.శివరాముడు, సంయుక్త కార్యదర్శిగా కే.రాఘవరెడ్డిలను ఎన్నుకున్నారు.

నేడు ఓపెన్ క్రికెట్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని ఆదివారం లొద్దిపల్లె గ్రామంలో ఓపెన్ టూ ఆల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు రూ.30వేలు, రూ.20వేలు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు కర్ల కిరణ్, మహేష్ తెలిపారు. ప్రవేశ రుసుం రూ.800 చెల్లించాలన్నారు. వివరాల కోసం 7780478910, 9000501168, 8074670001లను సంప్రదించాలని సూచించారు.

రేపు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

ఓర్వకల్లు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమి పండుగ సందర్భంగా కర్నూలులో సోమవారం తెలుగు రాష్ట్రాల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే టీమ్ సభ్యులు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, తనయుడు టీడీపీ యువ నాయకుడు జనార్దన్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఘనంగా ఉరుసు

సి.బెళగల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్రేవుల గ్రామంలో సయ్యద్ జాలలుద్దీన్ ఖాద్రి బడెసా ఉరుసు శనివారం ఘనంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి బందోబస్తు నిర్వహించారు.

ఓర్వకల్లులో 8 నుంచి..

ఓర్వకల్లు: ఓర్వకల్లులో వెలసిన హజరత్ అల్లాబకాష్ మియా వలి దర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి ముజావర్ ఎస్ఎండీ మహబూబ్ బాషా శనివారం తెలిపారు. ఈనెల 8వ తేదీ రాత్రి 8గంటల నుంచి పీఠాధిపతి ఇంటి నుంచి స్వామివారి సమాధికి గంధం, 9న అన్నదానం, కిస్తీలు, 10న జియారత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రగ్బీ పోటీల్లో రాణించాలి

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి బి.రామాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక బి.క్యాంపు క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి జట్లకు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14, 15 తేదీల్లో అనంతపురం పోలీస్ ట్రెనింగ్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ ప్రతినిధులు మహబూబ్ సుభాని, రాఘవేంద్ర, రవి.కిరణ్, సువర్ణ, నాగ శ్రీనివాసులు, అమృత పాల్గొన్నారు.

'రన్ ఫర్ జీసస్' టీషర్ట్స్ ఆవిష్కరణ

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈఎస్‌టీ ఆధ్వర్యంలో సిటీ పాస్టర్స్, స్థానిక సంఘం సహకారంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ రెవ.డా.ఆర్ఆర్ డి.సజీవరాజు తెలిపారు. శనివారం స్థానిక రాక్‌వుడ్ చర్చిలో నిర్వహించిన టీషర్టుల పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోల్స్ చర్చి ప్రెసిడెంట్ ఏడీఏ లింకన్, దాసరి సుధీర్, ఆనందరావు, సిటీ పాస్టర్ అసోసియేషన్ కార్యదర్శి దానుబాబు, సంఘ కాపరులు జీవన్, పాల్ అగస్టిన్, కిషోర్, ఒలంపిక్ సంఘం విజయ కుమార్, జయకర్, సురేష్, భాను, జయపాల్, ప్రవీణ్, మల్లెపోగు రాజు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): నగరంలోని బంగారుపేటలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. శనివారం సాయంత్రం బంగారుపేటలో నవోదయం కార్యక్రమంలో భాగంగా సీఐ చంద్రహాస్ ఆధ్వర్యంలో ఎస్ఐ రెహనా సిబ్బందితో కాలనీలో తనిఖీలు చేశారు. 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వసం చేసి నీలి షికారీ కాజల్‌ను అదుపులోకి తీసుకున్నారు.

రైతులకు విముక్తి కల్పించండి: ప్రజా పరిరక్షణ సమితి

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఇనాం భూములతో రైతులకు విముక్తి కల్పించాలని ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.బలరామ్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ కోరారు. శనివారం నగరంలోని ప్రజా పరిరక్షణ సమితి కార్యాలయంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇనాం భూములను తొలగించి, రైతుల పేరుతో ఎంట్రీ చేయాలని, అన్ని జిల్లాల్లో మండల తహసీల్దార్లు ఇనాం లేని భూములను ఉన్నట్లు తంబూ వేసి మార్చుతున్నారన్నారు. మిడ్తూరు మండలం జలకనూరు గ్రామంలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని, వీటిపై విజిలెన్స్ విచారణ చేసి తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చాపే క్రిష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

రీసర్వేతో రైతులకు ప్రయోజనం

మద్దికెర, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): భూరీసర్వే చేసి హద్దులు నిర్ణయించడం వల్లే రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తహసీల్దార్ హుశేన్‌సాహెబ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో సర్వేయర్లు, వీఆర్వోలు ఉన్నారు.

రేపు క్రిష్ణాపురంలో బండలాగుడు పోటీలు

వెల్దుర్తి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): క్రిష్ణాపురం గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని 7న బండలాగుడు(సీనియర్ విభాగం) పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచి లక్ష్మీదేవి తెలిపారు. పోటీల లో గెలుపొందిన వృషభాల యజమానులకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 78931 15701, 99598 57473లను సంప్రదించాలన్నారు.

సిద్ధనగట్టులో గిరకబండి పోటీలు

వెల్దుర్తి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): సిద్ధనగట్టు గ్రామంలో 7నశ్రీరామనవమిని పురస్కరించుకొని ఒక్క బండి గిరకపోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలన్నారు. మిగతా వివరాలకు 96039 18024, 95056 31989 నెంబర్లను సంప్రదించాలన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ


పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

వెల్దుర్తి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం సీనియర్ నాయకుడు సుబ్బరాయుడు మండలానికి వచ్చిన టీడీపీ సభ్యత్వ కార్డులను ఆయా గ్రామాలకు సంబంధించిన టీడీపీ నాయకులకు అందజేశారు. వెల్దుర్తిలో మండల కన్వీనర్ బలరాంగౌడు, గుంటుపల్లెలో ఈడుల వెంకటరాముడు టీడీపీ పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. సభ్యత్వ కార్డు ఉన్నవారికి ఇనూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో చెర్లకొత్తురు పుల్లయ్య, మంగంపల్లె

నేడు సీతారాముల కల్యాణోత్సవం

మద్దికెర, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని కోదండరామస్వామి దేవాలయంలో ఆదివారం వందేళ్ల సీతారామ కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయం నిర్మించి వందేళ్లు పూర్తి కావడంతో స్వామివారి శత వసంత కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. 9 రోజులుగా ప్రతి రోజు స్వామివారికి బిందుసేవ, కలశాభిషేకం, అలంకరణ దూపదీప నైవేద్యాలు, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు సీతారామకల్యాణోత్సవం జరుగుతుందన్నారు.

శ్రీరామనవమికి ముస్తాబవుతున్న ఆలయాలు

పత్తికొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పాతపేట రామాలయం, కొత్తపేట రామాలయంతోపాటు వాల్మీకి దేవాలయాలు, ఆంజనేయనగర్‌రామాలయాల్లో నిర్వాహకులు సీతారామకళ్యాణం నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లుచేపట్టారు. పాతపేట రామాలయం విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఆదివారం కార్యక్రమాలలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పాల్గొంటారని నిర్వాహకలు సురేష్‌కుమార్, శ్రీనివాసరెడ్డి తెలిపారు.


సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి


ఆదోనిలోని అరులయ్య వీధిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


ఆలూరు టీడీపీ కార్యాలయంలో..


వెల్దుర్తిలో..


మద్దికెరలో...


ఆదోని నోబెల్ కళాశాలలో..


ఆస్పరి ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో..


ఆదోనిరూరల్: ఆదోని తహసీల్దార్ కార్యాలయంలో..

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఆదోని, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాన బాబు జగ్జీవన్ రామ్ 118వ జన్మదిన వేడుకల సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తహశీల్దార్ రవి, ఉప తహశీల్దార్ వినీత్, సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ అశోక్, సీనియర్ సహాయకులు రామచంద్ర, ఖాసీం పాల్గొన్నారు.

● జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఘన నివాళి అర్పించారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

మద్దికెర: మద్దికెర గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుశేన్‌సాహెబ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆదోని అగ్రికల్చర్: బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త అని మాదిగ ఎంప్లాయిస్ నాయకులు అమలనాథన్, భాస్కర్, ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఆదోని పట్టణంలోని ఆయా సంఘాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అరులయ్య వీధిలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బాబు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించగా, కొత్త బస్టాండ్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాదిగ ఎంప్లాయిస్, బీసీ ఫెడరేషన్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పత్తికొండ: పత్తికొండలో బాబూ జగజ్జీవన్‌రాం జయంతి కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు జగజ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడవలసుధాకర్, విజయమోహన్‌రెడ్డి, మునినాయుడు ఉన్నారు.

తుగ్గలి: తుగ్గలి ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామాంజనమ్మ, ఆర్ఐ వెంకట్రాముడు, వీఆర్వోలు నవీద్‌పటేల్, ఎద్దులదొడ్డి తిమ్మయ్య, రవి, జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, బద్రీ, వినోద్ తదితరులు ఉన్నారు.

ఆలూరు రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్గీవన్ రామ్ జయంతి వేడుకలు ఎంపీడీవో సయ్యద్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

ఆస్పరి: ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బాబు జగ్గివన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంజప్ప మ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి అధ్యక్షుడుల కే చిన్న సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

● మద్దికెర, చిప్పగిరి, కృష్ణగిరి, తదితర మండలాల్లో బాబు జగ్గివన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


ఎస్టీయూ ఆధ్వర్యంలో..


కొత్త బస్టాండ్ వద్ద నివాళి అర్పిస్తున్న ఎంఈహెచ్‌ఎస్ నాయకులు


తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో...


టీడీపీ కార్యాలయంలో..

కేసులను ఎత్తివేయాలి


ఎమ్మెల్యే పార్థసారధికి వినతిపత్రం ఇస్తున్న సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : 2019లో సీపీఎస్ రద్దు కోరుతూ ఏపీసీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి చేపట్టిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులపై గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారధిని కలిసి ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కలసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు ఉద్యోగుల హక్కు అని గళమెత్తిన తమపై కక్ష సాధింపుగా ప్రభుత్వం కేసులు పెట్టడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు జంబులయ్య, సురేష్, రవి, శ్రీనివాసులు, రామచంద్ర, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి


మాట్లాడుతున్న కటారు కొండ శీనప్ప

ఆలూరు రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటారు కొండ శీనప్ప అన్నారు. శనివారం మొలగవల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం సాగు నీటి ప్రాజెక్టులు పరిశ్రమలు తదితర అభివృద్ధిలో ముందుకు పోతుందని అన్నారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు బెలగంటి హనుమప్ప, కమ్మరామంజినేయులు, వెంకటేశ్వరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఆలూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 6వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు, రెండవ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు ఈనెల 11న ఆఖరు తేదీని స్పెషల్ ఆఫీసర్ సుహాసిని శనివారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలు ఈ అవకాశంను సద్వినియోగంచుకోవలన్నారు. అన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

వైభవంగా వీరభద్ర స్వామి వసంతోత్సవం


ఆస్పరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కైరుప్పల గ్రామంలోవ వెలసిన భద్రకాళి వీరభద్రస్వామి వసంతోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన వసంతోత్సవంలో యువకులు, చిన్నారులు, మహిళలు గ్రామస్తులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు. కైరుప్పుల గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాలైన పుష్పాపలదొడ్డి, బిల్లేకల్, కలపరి, పుటకలమర్రి, కారుమంచి, వలగొండ గ్రామాలలో స్వామి వసంవతోత్సవం వేడుకలు జరుపుకుఆన్నరు. ఈ సందర్భంగా ఆలయంలో పల్లకి సేస నందికోల సేవ నిర్వహించారు.

ఘనంగా వీణ విజయరామరాజు వర్ధంతి


ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు వీణ విజయరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్టీయూ నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ హక్కులకై ప్రభుత్వంపై పోరాడి సమస్యలను పరిష్కరించిన మహనీయుడు మాజీ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత వీణ విజయరామరాజు అని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. శనివారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విజయరామరాజు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అధికారుల పెత్తనం యాజమాన్యాల ఇష్టరాజ్యం పోయి ఉపాధ్యాయులకు కనీస హక్కులు ఉండాలని ఉద్యమబాట పట్టిన వ్యక్తి వీణ విజయరాజు అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మహాదేవప్ప, రమేష్ నాయుడు, వీరచంద్ర, ప్రహల్లాద, సత్య, సుధాకర్, ఉరుకుందప్ప, రాజా సతీష్ పాల్గొన్నారు. ఎస్టీయూ భవనంలో అసోసియేటెడ్ అధ్యక్షుడు నాగేద్రప్ప, నరసింహులు, నాగప్రసాద్ ఆధ్వర్యంలో విజయరామరాజు వర్ధంతిని జరుపుకున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న వెంకప్ప

దేవనకొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంలో మృతి చెందిన ప్రవీణ్ కుటుంబానికి ఆలూరు జనసేన ఇన్‌చార్జీ వెంకప్ప రూ.లక్ష, 50వేల ఆర్థిక సాయం దేవనకొండలోని టీడీపీ కార్యాలయంలో అందజేశారు. పేద కుటుంబాలను ఆదుకోవడంలో జనసేన ముందుంటుందన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి సాయం చేయకపోగా, శవ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, తెర్నేకల్ సర్పంచు అరుణ్‌కుమార్, కూటమీ నాయకులు ఉచ్చీరప్ప, జగదీష్, ఇమ్మానేయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ


మృతుడి కుటుంబానికి రూ. ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ఆదోని, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆదోని నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన వీరేష్ మృతి చెందాడు. అయితే వీరేష్‌కు టీడీపీ సభ్యత్వం ఉన్నందున టీడీపీ నుంచి రూ.5లక్షల ప్రమాద బీమా చెక్కు వచ్చింది. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు రామస్వామి, అప్సర్ బాషా, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మధిర వీరేష్, సుధాకర్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వంతో జీవితానికి భరోసా

తుగ్గలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వం తీసుకోవడంతో ప్రతి ఒక్కరి జీవితానికి భరోసా ఇస్తుందని టీడీపీ నాయకులు, పంచాయతీ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్, సర్పంచ్ చౌడప్ప అన్నారు. శనివారం బొందిమడుగులలో టీడీపీ పార్టీ నుంచి వచ్చిన సభ్యత్వ నమోదు కార్డులను కార్డుదారులకు పంపిణీ చేశారు.

పోటాపోటీగా రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలు పోటాపోటీగా జరిగాయి. శనివారం మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శ్రీరామనవమి సందర్భంగా ఆర్మీ జవాన్‌లు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి నుంచి మూడు బహుమతులు రూ.15వేలు, రూ.10వేలు, రూ.5వేలు అందించడంతో పాటు బెస్టు ప్లేయర్స్ అవార్డులు కూడా అందజేస్తామన్నారు.

చెరువులను నింపండి

● మంత్రి నారా లోకేశ్‌కు వినతి


మంత్రి నారా లోకేషను కలిసిన టీడీపీ నాయకుడు

ఆస్పరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఎనిమిది గ్రామాల ప్రజలు తాగునీటి కష్టాలు తీర్చే వెంగళ్ళాయి దొడ్డి మైనర్ ఇరిగేషన్ చెరువులు నీటితో నింపాలని మండలంలోని కైరుప్పల గ్రామ టీడీపీ నాయకుడు వరప్రసాద్ మంత్రినారా లోకేశ్‌ను కోరారు. శనివారం విజయవాడలో కలిసి సమస్యను విన్నవించారు. చెరువుకు సమీపంలో వెళ్తున్న హంద్రీ నుంచి ఎత్తిపోతుల పథకాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చెరువుల ద్వారా వెంగళాయి దొడ్డి, కైరుప్పల, చెన్నంపల్లి, పుష్పాలదొడ్డి, కల్లపరి, దొడగొండ, కారుమంచి, డీ కోటకొండ, బైలుపత్తికొండ, గ్రామాల తాగుసాగు నీటి కష్టాలు తీరుతాయని నారా లోకేశ్‌కు వివరించారు. మంత్రి చెరువులకు నీటిని నింపుతామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి

తుగ్గలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున అన్నారు. శనివారం మండలంలోని జొన్నగిరిలో రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు.

ఘనంగా ఎంపీకే పాఠశాల వార్షికోత్సవం

హొళగుంద, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : చిన్నహ్యాట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత కన్నడ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా శనివారం జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, చిన్నహ్యాట గ్రామ సర్పంచ్ ఎం హేసానుల్లా, ఎంపీటీసీ శివన్న, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్ పర్సన్ కె నీలకంఠప్ప, హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం దొడ్డ బసప్ప, ఉపాధ్యాయులు గుర బసవరాజు, టీటీ ఖలందర్, ఉపాధ్యాయుని జి రాజేశ్వరి హాజరయ్యారు.

రాములోరి కల్యాణానికి ఆలయాలు సిద్ధం



ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీలో విద్యుద్దీపాలంకరణలో ఆంజనేయస్వామి ఆలయం

ఎమ్మిగనూరు , ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆయా ఆలయాలు శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబయ్యాయి. పట్టణంలోని వీవర్స్ కాలనీలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయం, ఎస్ఎంటీ కాలనీలో ఆంజనేయ స్వామి, మత్రాల తిమ్మప్పస్వామి దేవాలయం, తేరు బజారు లోని ఆంజనేయ స్వామి, సోగనూరు రోడ్డులో ఉన్న వజ్రాంజనేయస్వామి, ఎద్దుల మార్కెట్ సమీపంలో ఉన్న సీతారామ నగర్‌లోని సీతారాములస్వామి, సున్నంబట్టి వీధిలోని ఆంజనేయస్వామి ఆలయాలను నిర్వాహకులు విద్యుత్‌దీపాలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం సీతారాముల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఎమ్మిగనూరు రూరల్: శ్రీరామ నవమి వేడుకలకు మండలంలోని సీతారాములు, ఆంజనేయస్వామి తదితర దేవాలయాలు ముస్తాబయ్యాయి. అలాగే సిరాలదొడ్డి, రాళ్లదొడ్డి, కడిమెట్ల, కడివెళ్ల, కందనాతి, మసీదుపురం, శ్రీరామనగర్, గుడికల్లు, దైవందిన్నె, కె. తిమ్మాపురం తదితర గ్రామాల్లోని ఆలయాలను అర్చకులు, నిర్వాహకులు రంగులు వేయించి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

పెద్దకడుబూరు: మండలంలోని హెచ్. మురవణి, పులికనుమ, గంగుల పాడు, పెద్దకడుబూరు తదితర గ్రామాల్లో దేవాలయాలను నిర్వాహకులు అలంకరించారు. తెల్లవారు జామునే సీతారాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కల్యాణాన్ని నిర్వహించనున్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయా పార్టీల, ప్రజాసంఘాల కార్యాలయాల్లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో వైసీపీ, కాంగ్రెస్, జై భీమ్, ఎస్టీయూ, ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ, జై భీమ్ ఎమ్మార్పీఎస్, కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ యువత జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొండయ్య చౌదరి, మిఠాయి నరసింహులు, రాందాసుగౌడు, మాచాని శివశంకర్, సుందర్‌రాజు, రంగస్వామిగౌడు, నాగరాజు, తురేగల్ నజీర్, ఖలీముల్లా, రంగన్న, ఉరుకుందు, జయన్న, కటారి రాజేంద్ర, సలీం, అంబేడ్కర్, రాజులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్ఐ హఫీజ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కేశన్న ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వీఆర్వోలు ఈరన్న, మోహన్, రాజానందం, వెంకటేష్ పాల్గొన్నారు.

మంత్రాలయం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కిం జానయ్య అన్నారు. శనివారం మంత్రాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జైభీమ్ ఎమ్మార్పీఎస్, ఏపీ ఎమ్మార్పీఎస్, దండు వీరయ్య ఎమ్మార్పీఎస్, కేవీపీఎస్, బీఎస్ఎస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గర్జి హనుమన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి యేబు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జయరాజు, బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్, కేవీపీఎస్ నాయకులు అనిల్, వీరేష్, బీఎస్ఎస్ నాయకులు దేవపుత్ర, దేవదాసు, ప్రభుదాసు, సుజ్ఞానం, ప్రసన్నకుమార్, డేవిడ్, నరసింహులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: మండల కేంద్రమైన పెద్దకడుబూరులో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వీఆర్వో నరసన్న, సీపీఎం నాయకులు తిక్కన్న, సీనియర్ విలేకరి పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యువరాజు, ఉపాధ్యక్షుడు సతీష్, వైసీపీ నాయకులు బొగ్గుల అర్లప్ప, ముక్కరన్న పాల్గొన్నారు.

నందవరం: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో శనివారం డీటీ శశిశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అలాగే దేశాయి గురు రాజారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వీఆర్వో నతానీయేలు, ముగతి రఘు, శేఖర్, మాజీ సర్పంచ్ రామన్నగూడు, సాధిక్ పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్టాండ్ ప్రాంగణంలో కేవీపీఎస్, ఆటో యూనియన్, నాయకులు వీరేష్, రాఘవేంద్ర, నబిరసూల్ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డప్పుకళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, కేవీపీఎస్ రంగస్వామి, జయరాజ్, మాదన్న, ఆటో యూనియన్ నాయకులు ఈరన్నగౌడ్, మాబాషా, చిన్న బాషా, రాజు, ప్రకాష్, పెద్దరాజు, శివ, నాగరాజు రాకేష్ పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మంత్రాలయంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు



గోనెగండ్లలో..

వైభవంగా కవీంద్ర తీర్థుల పూర్వారాధన



కవీంద్ర తీర్థుల బృందావనానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పరమగురువులైన పూర్వపు పీఠాధిపతి కవీంద్ర తీర్థుల పూర్వారాధన మహోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కర్ణాటకలోని అనుగొంది నవబృందావనంలో వెలసిన కవీంద్ర తీర్థుల బృందావనానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం వేదపండితుల మంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల మధ్య బృందావనానికి నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, విశేష పంచామృతాభిషేకం నిర్వహించి బంగారు, వెండి ఆభరణాలతో పాటు, పట్టు వస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. సంస్థాన పూజలో భాగంగా మూలరాములకు విశేషంగా బంగారు నాణేలతో అభిషేకం చేశారు. భక్తులకు వేదపండితులు కవీంద్ర తీర్థుల ప్రవచన సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్‌ఆచార్, పవన్ ఆచర్, విజయేంద్రాచార్, ఆనందతీర్థఆచార్, గౌతమ్ ఆచార్, గోపాలకృష్ణస్వామి, వరధేంద్రాచార్, భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పట్టణంలోని మూగతి పేట శనివారం చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసుల, స్థానికుల వివరాల ప్రకారం.. మూగతి పేటకు చెందిన బాలచంద్ర (37)అనే వ్యక్తి మగ్గం పని చేస్తూ జీవనం సాగించేవాడు. భార్య గౌతమి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకుకి కంటికి దెబ్బ తగలడంతో గతేడాది బ్యాంక్‌లో రూ1.50లక్షలు రుణం తీసుకొని ఆపరేషన్ చేయించాడు. ఓ వైపు కుమారుడికి గాయం మానకపోవడం.. మరోవైపు అప్పుకు వడ్డీ పెరగడంతో మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

'స్లాట్ బుకింగ్ విధానం హర్షణీయం'

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన స్లాట్ బుకింగ్ విధానం హర్షించదగ్గ విషయమని పట్టణ జేఎస్పీ నాయకులు కురువ పుల్లన్న అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్లాట్ బుకింగ్ విధానం వల్ల రిజిస్ట్రేషన్లు పారదర్శకంగా జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సబ్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, నరసింహులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దత్తత గ్రామంలో అభివృద్ధి పనులు

నందవరం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దత్తత గ్రామమైన పూలచింతలో అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు. రూ. 70 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని పాఠశాలను అప్‌గ్రేడ్ చేయించారు. అలాగే ఇంకుడు గుంతల కోసం రూ. 3 లక్షలు కేటాయించారు. రూ 10 లక్షలతో గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా పైపులైన్లు వేయించారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తమ గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో సస్యశ్యామలంగా మారనుందని సర్పంచ్ అక్కమాంబదేవి, టీడీపీ నాయకులు బండేగురుస్వామి హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా గంజహళ్లి బడేసాహెబ్ స్వామి మాస పూజలు

గోనెగండ్ల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన బడేసాహెబ్ స్వామివారి మాస పూజలు శనివారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి స్వామివారి మునిమనవళ్లు స్వామివారి జీవసమాధిని ప్రత్యేక పూలతో అలంకరించి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తులు హాజరయ్యారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం గీతాలాపన, భక్తి గీతల పోటీలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం రాకుండా ఉండేందుకాగాను పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను గ్రామ సర్పంచ్ రాముడు, కార్యదర్శి వెంకటేష్ నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. మట్టిగాజుల, బొమ్మల దుకాణాలు మహిళలను ఆకట్టుకున్నాయి. ఈ మాస పూజలు ప్రశాంతంగా జరగడంతో నిర్వాహకులు, పోలీసులు, ఊపిరి పీల్చుకున్నారు.

బసవన్న తిరుగు ప్రయాణం

- కర్ణాటక భక్తుల 1500 కిలో మీటర్ల పాదయాత్ర
- వారి వెంటే బసవన్న కూడా...



శ్రీశైలం నుంచి కోసిగి మీదుగా పాదయాత్రగా వెళ్తున్న బసవన్న, కర్ణాటక భక్తుడు

కోసిగి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగ పురస్కరించుకుని 20 రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రం బాగల్‌కోట జిల్లా బిలిగి తాలుకా నాగురాల్ గ్రామానికి చెందిన రవి చావన్, విఠల్‌రాథోడ్ తమ బసవన్నను తీసుకుని శ్రీశైలానికి ఉగాది పండుగ ముందు పాదయాత్రగా వెళ్లాడు. అక్కడ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ఉగాది ఉత్సవాల అనంతరం కర్ణాటకకు తిరుగు ప్రయాణం పాదయాత్రగా బసవన్నతో పాటు కర్ణాటక భక్తులు మొదలు పెట్టాడు. శనివారం కోసిగి మీదుగా వెళ్లారు. రానూ, పోనూ 1500 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నట్లు ఆ భక్తులు రవిచావన్, బిట్టల్ రాథోడ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

పరిమితికి మించితే చర్యలు తప్పవు: ఎస్ఐ

కోసిగి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేసి ఆటోలను సీజ్ చేస్తామని కోసిగి ఎస్ఐ జి.హనుమంతరెడ్డి హెచ్చరించారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రయాణం ఆటో.. ఇటో... ఆటో టాపుపై విద్యార్థుల ప్రయాణం.. అనే కథనానికి ఎస్ఐ స్పందించి శనివారం రేణుకా ఎల్లమ్మ దేవి మైదానంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.